



తెలుగు జాతీయ దినపత్రిక

# అక్షర విజేత

నిజం నిర్భయం నిష్పక్షం

తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక







ఆంధ్రప్రదేశ్ సంపుటి:05 సంచిక :64 ఎడిటర్ : బి. అనిల్ కుమార్ పేజీలు : 10, వెల. 6రూ/ 06 శనివారం డిసెంబర్2025




# కోనసీమ వివాదం

- పవన్ క్షమాపణ చెప్పకపోతే సినిమాలు ఆడనివ్వం
- "తెలంగాణ ప్రజల దిష్టి తగిలిందన్న వ్యాఖ్యలపై భగ్గుమన్న మంత్రి కోమటిరెడ్డి
- అనుభవం లేని మాటలంటూ హెచ్చరిక"



**అక్షరవిజేత ఎడిటర్ డా.బి,అనిల్ కుమార్/అమరావతి:** ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి, జనసేన అధినేత పవన్ కల్యాణ్ కోనసీమ కొబ్బరి తోటలపై చేసిన వ్యాఖ్యలు తెలుగు రాష్ట్రాల రాజకీయాల్లో పెను దుమారం సృష్టించాయి. కోనసీమలో ఎండిపోతున్న కొబ్బరి చెట్లకు "తెలంగాణ ప్రజల దిష్టి తగిలింది" అంటూ పవన్ కల్యాణ్ చేసిన వ్యాఖ్యలపై తెలంగాణ మంత్రి, సినీమాటోగ్రఫీ శాఖా మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి తీవ్రస్థాయిలో ఆగ్రహం వ్యక్తం చేశారు. పవన్ బేషరతుగా క్షమాపణలు చెప్పకపోతే, తెలంగాణలో ఆయన నటించిన ఒక్క సినిమాను కూడా విడుదల కానివ్వనని ఆయన సంచలన హెచ్చరిక చేశారు.

### దిష్టి కామెంట్ వెనుక అసలు కథ ఏమిటి?

కోనసీమలోని అంబేద్కర్ కోనసీమ జిల్లాలో ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ ఇటీవల పర్యటించారు. శంకరగుప్తం డ్రైన్ కారణంగా ఉప్పునీరు చేరి దెబ్బతిన్న కొబ్బరి తోటలను పరిశీలించి, రైతులతో ముఖాముఖి నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, "గోదావరి జిల్లాలు పచ్చదనంతో కళకళలాడుతూ ఉండేవి. అందుకే రాష్ట్ర విభజన జరగడానికి ఈ ప్రాంత పచ్చదనం కూడా ఒక కారణమైంది. ఇప్పుడు కోనసీమ కొబ్బరి చెట్లు మోడుబారిపోవడం చూస్తుంటే తెలంగాణ వాళ్ల దిష్టి తగిలిందా అనిపిస్తోంది" అంటూ వ్యాఖ్యానించారు.

5



# పండుగలా మెగా పీటీఎం..

## విద్యార్థులతో ముచ్చటించిన సీఎం చంద్రబాబు

- పార్వతీపురం మన్యం జిల్లా భామినిలో మెగా పేరెంట్స్-టీచర్స్ మీటింగ్
- సీఎం చంద్రబాబు చేతుల మీదుగా గ్యారంటీడ్ ఎఫ్ఎల్ఎన్ కార్యక్రమం ప్రారంభం
- ప్రభుత్వ పాఠశాలల్లో క్లిక్కర్ విధానానికి శ్రీకారం చుట్టిన ప్రభుత్వం
- విద్యార్థులు, తల్లిదండ్రులతో ముఖాముఖి నిర్వహించిన సీఎం, మంత్రి లోకేశ్
- విద్యార్థుల ప్రదర్శనలు, నైపుణ్యాలను అభినందించిన ముఖ్యమంత్రి

పార్వతీపురం మన్యం జిల్లా భామిని ఆదర్శ పాఠశాలలో నిర్వహించిన 'మెగా పేరెంట్స్-టీచర్స్ మీటింగ్ (పీటీఎం)' పండుగ వాతావరణంలో ఉత్సాహంగా జరిగింది. ఈ కార్యక్రమానికి సీఎం చంద్రబాబు ముఖ్య అతిథిగా హాజరై, రాష్ట్రంలోని ప్రభుత్వ పాఠశాలల విద్యార్థుల కోసం రెండు కీలక కార్యక్రమాలను లాంఛనంగా ప్రారంభించారు. విద్యా, ఐటీ శాఖల మంత్రి నారా లోకేశ్‌తో కలిసి ఆయన 'గ్యారంటీడ్ ఫౌండేషనల్ లిటరసీ అండ్ న్యూమరసీ (ఎఫ్ఎల్ఎన్)', 'క్లిక్కర్' విధానాలకు శ్రీకారం చుట్టారు

5

# దేవాలయాల సంపద దేవుడిదే.. బ్యాంకులకు వాడొద్దు

## సుప్రీంకోర్టు సంచలన తీర్పు

- గుడి డబ్బును సహకార బ్యాంకుల కోసం వాడరాదని ఆదేశం
- కేరళ హైకోర్టు తీర్పును సమర్థించిన సర్వోన్నత న్యాయస్థానం
- ప్రజల నమ్మకాన్ని బ్యాంకులు చూరగొనాలని జస్టిస్ సూర్యకాంత్ హితవు



5

దేవాలయాల ఆస్తులు, సంపదకు సంబంధించి సుప్రీంకోర్టు శుక్రవారం ఒక సంచలన తీర్పు వెలువరించింది. ఆలయాల సంపద దేవుడికే చెందుతుందని, దాన్ని సహకార బ్యాంకుల మనుగడ కోసం వినియోగించరాదని సర్వోన్నత న్యాయస్థానం స్పష్టం చేసింది. ఈ విషయంలో కేరళ హైకోర్టు ఇచ్చిన తీర్పును సమర్థిస్తూ ఈ ఆదేశాలు జారీ చేసింది.దేవాలయానికి చెందిన డిపాజిట్లను తిరిగి చెల్లించాలని కేరళ హైకోర్టు ఆదేశించడాన్ని సవాలు చేస్తూ అక్కడి సహకార బ్యాంకులు సుప్రీంకోర్టును ఆశ్రయించాయి.

# రేవంత్ రెడ్డి ఆదేశిస్తే రాజీనామాకు సిద్ధం: దానం నాగేందర్

- ఎన్నికల్లో పోటీ చేయడం, పోరాడటం తనకు కొత్త కాదని వ్యాఖ్య
- ఎమ్మెల్యేల అనర్హత కేసు సుప్రీంకోర్టులో కొనసాగుతోందని వెల్లడి
- మరో పదేళ్లు రేవంత్ సీఎంగా ఉంటేనే అభివృద్ధి సాధ్యమన్న దానం

5



# జీవితంలో ఉన్నత స్థానానికి రావాలంటే గురువుల దీవెనలు ఎంతో అవసరం"

ఉపాధ్యాయులను చూస్తే ఒక్కోసారి నాకు బాధేస్తుంది. ఇంట్లో ఇద్దరు బిడ్డలుంటేనే, వారిని స్కూలుకు పంపితే కాసేపు ప్రశాంతంగా ఉంటుందని తల్లిదండ్రులు అనుకుంటారు. అలాంటిది, ఒకే గదిలో అంతమంది పిల్లల అల్లరిని భరిస్తూ, వారిని క్రమశిక్షణలో పెడుతూ పాఠాలు చెప్పాలంటే ఉపాధ్యాయులు ఎంత అలసిపోతారో ఆలోచించండి" అని ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ అన్నారు. విద్యార్థులు తమ గురువుల కష్టాన్ని అర్థం చేసుకోవాలని, వారి పట్ల గౌరవంగా మెలగాలని సూచించారు.

5



# ఘనంగా మూడవ టీచర్స్ మరియు పేరెంట్స్ ఆత్మీయ సమ్మేళనం

అక్షర విజేత మెంటాడ:
కార్పొరేట్ స్కూలుకు దీటుగా ప్రభుత్వ పాఠశాలల యొక్క విద్య ప్రమాణాలను మెరుగుపరిచే ప్రణాళికలో భాగముగా రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన పేరెంట్స్ టీచర్స్ ఆత్మీయ సమ్మేళన కార్యక్రమాన్ని మండలంలో గల అన్ని పాఠశాలలో ఘనంగా నిర్వహించారు. విద్యార్థుల భవిష్యత్తు మెరుగైన విద్యా ప్రమాణాలు కేవలం ఉపాధ్యాయులతోనే సాధ్యం కాదని అందుకు తల్లిదండ్రుల సహాయ సహకారం, పూర్వ విద్యార్థుల సలహాలు సూచనలు, స్థానిక ప్రజా ప్రతినిధులు ప్రోత్సాహ విలువలు సమతుల్యంతో నే విద్యార్థుల జీవితానికి బంగారు బాట వేయగలమని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం భావించి పేరెంట్స్ టీచర్స్ ఆత్మీయ సమ్మేళనం ఈరోజు (శుక్రవారం) ప్రతిష్టాత్మకంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మెంటాడ, పెద మేడపల్లి , చల్లపేట మరియు అన్ని గ్రామంలో గల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, ఏపీ మోడల్ స్కూల్, డిపి ఈపి స్కూల్, ఎంపీపీ ఆదర్శ పాఠశాల తదితర పాఠశాలల్లో ప్రభుత్వ ఆదేశాల మేరకు శుక్రవారంపేరెంట్స్ టీచర్స్ ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ ప్రతి విద్యార్థి ఉన్నత శిఖరాలకు చేరాలంటే క్రమశిక్షణతో కూడిన విద్య అవసరమని ఎంతో ఉన్నత చదువులు చదివిన ఉపాధ్యాయుల బోధనకు విద్యార్థుల తల్లిదండ్రుల సహకారం ఉంటేనే విద్యార్థుల భవిష్యత్తు బాగుంటుందని విద్యార్థుల యొక్క దినచర్యను ఎప్పటికప్పుడు గమనిస్తూ ఉండాలని విద్యార్థిని విద్యార్థుల యొక్క భవిష్యత్ కేవలం ఉపాధ్యాయులకే పరిమితం కాదని తల్లిదండ్రులు బాధ్యత తప్పనిసరిగా ఉండాలని వారి ప్రవర్తన, మాటతీరు, చదువులో ఏకాగ్రత, మానసికంగా, శారీరకంగా గుణ గణాల్లోనూ, పిల్లలను తల్లిదండ్రులు పరిశీలిస్తుండాలని తెలిపారు. మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు చలుమూరి వెంకట్రావు మాట్లాడుతూ నేటి విద్యార్థులకు ప్రభుత్వం అనేక రకాలైన సౌకర్యాలు కల్పిస్తూ విద్యా ప్రమాణాలను మెరుగుపరచడానికి అనేక కార్యక్రమాలు నిర్వహిస్తూ విద్యార్థులను ప్రోత్సహిస్తుండగా విద్యార్థుల తల్లిదండ్రులు వాటిని సద్విని చేసుకోవాలని కోరారు. పెదమేడ పల్లి జిల్లా పరిషత్ పాఠశాల టీ షర్ట్ మరియు ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమంలో పూర్వ విద్యార్థి దొగ్గ వరలక్ష్మి మాట్లాడుతూ భయం లేని విద్య ఎప్పటికీ రాణించదని టీచర్లు గద్దింపు విద్యార్థులకు పదునైన సాధన వంటిదని అని అన్నారు. మహిళలు దేనికి తక్కువ కాదని అని తెలిపారు. నేను కూడా ప్రభుత్వ పాఠశాలలో చదువుకొని సబ్ ఇన్స్పెక్టర్ ఉద్యోగం చేస్తున్నానని తెలియజేశారు. పూర్వ విద్యార్థి కిలపత్తి. తిరునాధరావు మాట్లాడుతూ ఉపాధ్యాయుల దండన విద్యార్థులకు మంచి చేస్తుందని తల్లిదండ్రులు గ్రహించాలని ఆయన కోరారు. గురుదేవోభవ స్ఫూర్తితో ఉపాధ్యాయులపై గౌరవంతో తల్లిదండ్రుల యందు భయభక్తులతో పెద్దల సూచన మేరకు చక్కటి విద్యను అభ్యసించి నేడు జిల్లాలో ఏ సిటీవోగా ఉద్యోగం చేస్తున్నానని. అందరూ కూడా ఏదో ఒక ఉద్యోగంలో ఉండాలని కోరుతున్నట్లు తెలిపారు.



మెంటాడలో కస్తూరిబా బాలికల పాఠశాల ఉపాధ్యాయులు మరియు తల్లిదండ్రుల ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమంలో ప్రత్యేక అతిథిగా స్పెషల్ ఆఫీసర్ చిట్రాజు హాజరయ్యారు. ఈ కార్యక్రమానికి ముందుగానే విద్యార్థుల తల్లిదండ్రులు ఉపాధ్యాయులు తరగతులు వారీగా ప్రత్యేక సమావేశం నిర్వహించుకొని అనేక సమస్యలపై చర్చించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ రాయిపల్లి రవి, గొర్లే
ముసలి నాయుడు, మాజీ జడ్పిటిసి రెడ్డి ఇందిర, విద్యార్థులు, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, విద్యా కమిటీ చైర్మన్లు, సభ్యులు, ప్రజా ప్రతినిధులు, పూర్వ విద్యార్థులు, సంఘ సంస్కర్తలు తదితరులు పాల్గొన్నారు

# కోనసీమ వివాదం

**మంత్రి కోమటిరెడ్డి ఘాటు స్పందన**

పవన్ కల్యాణ్ వ్యాఖ్యలు తెలంగాణ ప్రజల మనోభావాలను తీవ్రంగా దెబ్బతీశాయని మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి మండిపడ్డారు. హైదరాబాద్‌లోని గాంధీభవన్‌లో మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ, రాజకీయ అనుభవం లేకపోవడం వల్లనే పవన్ ఇలాంటి "అపరిపక్వ" వ్యాఖ్యలు చేస్తున్నారని విమర్శించారు."కోనసీమ కొబ్బరి చెట్లకు తెలంగాణ ప్రజల దిష్టి తగలలేదు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో ఆంధ్ర పాలకుల నిర్లక్ష్యం వల్లే దశాబ్దాల పాటు తెలంగాణ ప్రజలు ఫ్లోరైడ్ విషపు నీటిని తాగారు. హైదరాబాద్ ఆదాయంతో విశాఖ, కాకినాడ వంటి నగరాలు అభివృద్ధి చెందాయి. తెలంగాణ వెనుకబాటుకు కారణమైన పాలకులను ప్రశ్నించకుండా, ప్రజలపై నిందలు వేయడం సరికాదు.ఒక మంత్రిగా చెబుతున్నాను. పవన్ కల్యాణ్ తెలంగాణ ప్రజలకు బేషరతుగా క్షమాపణ చెప్పాలి. లేదంటే... ఆయన నటించిన సినిమాలు ఏ ఒక్క థియేటర్‌లో కూడా విడుదల కానివ్వం అని మంత్రి కోమటిరెడ్డి ఘాటుగా స్పందించారు.

**రాజకీయ దుమారంపై జనసేన వివరణ**

కోమటిరెడ్డి వ్యాఖ్యలు తీవ్ర రాజకీయ చర్చకు దారి తీశాయి. బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీలోని ఇతర నేతలు కూడా పవన్ వ్యాఖ్యలను ఖండిస్తూ, ఆయన తక్షణమే క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. మరోవైపు, పవన్ కల్యాణ్ అభిమానులు సోషల్ మీడియాలో మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డిని లక్ష్యంగా చేసుకుని ట్రోలింగ్‌కు దిగడం కూడా వివాదానికి మరింత ఆజ్యం పోసింది.అయితే, ఈ వివాదంపై స్పందించిన జనసేన పార్టీ కేంద్ర కార్యాలయం ఒక ప్రకటన విడుదల చేసింది. పవన్ కల్యాణ్ వ్యాఖ్యలను వక్రీకరించి, ఉద్దేశపూర్వకంగా ఇరు రాష్ట్రాల మధ్య విద్వేషాలు రెచ్చగొట్టేలా ప్రచారం చేస్తున్నారని ఆ ప్రకటనలో పేర్కొన్నారు. ఈ సున్నితమైన అంశంపై రాజకీయ పార్టీల నేతలు సంయమనం పాటించాలని జనసేన కోరింది.

# రాష్ట్రంలో ఐఐటి, నీట్ అకాడమీల ఏర్పాటు

**రాష్ట్ర సాంఘిక సంక్షేమ అదనపు కార్యదర్శి సునీల్ రాజ్ కుమార్**

**కార్పొరేట్ కు ధీటుగా గురుకుల పాఠశాలలు-విజయవాడలో లాంగ్ టర్మ్ నీట్ కోచింగ్ సెంటర్**

తాడేపల్లిగూడెం (అక్షర విజేత) పశ్చిమగోదావరి జిల్లా బ్యూరో:
కార్పొరేట్ పాఠశాలలకు దీటుగా జాతీయస్థాయిలో విద్యార్థులు సీట్లు సాధించేందుకు రాష్ట్రవ్యాప్తంగా 10 ఐఐటి, నీట్ అకాడమీ కోచింగ్ సెంటర్లను ఏర్పాటు చేస్తున్నామని రాష్ట్ర సాంఘిక సంక్షేమ గురుకుల విద్యాలయాల సంస్థ అదనపు కార్యదర్శి కె.సునీల్ రాజ్ కుమార్ చెప్పారు. తాడేపల్లిగూడెం మండలం పెద తాడేపల్లిలోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గురుకుల పాఠశాలలో శుక్రవారం నిర్వహించిన మెగా పేరెంట్స్ మీట్ కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గురుకుల పాఠశాలలో ఎంపీసీ, బైపీసీ చదివే విద్యార్థులు జాతీయస్థాయిలో నిర్వహించే ఐఐటీ, నీట్ లాంటి వాటిలో సీట్లు సాధించేందుకు నైపుణ్యం గల అధ్యాపకులతో కోచింగ్ సెంటర్లు ఏర్పాటు చేశామనీ సుమారు 250 నీట్ ఐఐటి సీట్లు సాధించడమే లక్ష్యంగా పనిచేస్తున్నామని అన్నారు. కార్పొరేట్ పాఠశాలకు దీటుగా గురుకుల పాఠశాలలో అన్ని మౌలిక వసతులు ఏర్పాటు చేస్తున్నామన్నారు. నీట్ లాంగ్ టర్మ్ కోచింగ్ తీసుకునే విద్యార్థులకు ఆరోగ్యపరమైన ఇబ్బందులు తలెత్తకుండా



ప్రతి పాఠశాలలో హెల్త్ సూపర్వైజర్ ను నియమించామన్నారు. ప్రభుత్వం అందిస్తున్న విద్యా వనరులను సద్వినియోగం చేసుకుని నైపుణ్యాభివృద్ధి పెంపొందించుకోవాలన్నారు. నేటి పోటీ ప్రపంచంలో విద్యతోపాటు క్రీడలు సాంస్కృతిక, స్కౌట్ అండ్ గైడ్, ఎన్ సి సి లాంటి కార్యక్రమాల్లో రాణిస్తే ఉన్నత విద్య ఉద్యోగ అవకాశాలు త్వరితగతిన లభిస్తాయి అన్నారు. ఇటీవల లక్నోలో నిర్వహించిన స్కౌట్ అండ్ గైడ్స్ జంబోరి కార్యక్రమంలో 56 మంది విద్యార్థులకు పాల్గొని సర్టిఫికెట్లు సాధించడం అభినందనీయం అన్నారు. రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ రవికుమార్ మాట్లాడుతూ విద్యార్థి స్థాయి నుంచి నూతన ఆవిష్కరణల కోసం అడుగులు వేయాలన్నారు. విద్యతోనే అభివృద్ధి సాధ్యం అన్నారు. ప్రిన్సిపల్ రాజారావు మాట్లాడుతూ ప్రతి విద్యార్థి అన్ని సబ్జెక్టులలో నైపుణ్యం సాధించాలన్నారు. ఉపాధ్యాయులు చేస్తున్న కృషికి విద్యార్థుల తల్లిదండ్రులు సహకరించాలన్నారు. పదో తరగతిలో నూటికి నూరు శాతం ఉత్తీర్ణత సాధించడమే లక్ష్యంగా ప్రణాళిక రూపొందించామన్నారు. ఆత్మీయ సమావేశంలో పెద్ద ఎత్తున తల్లిదండ్రులు పాల్గొనడం సంతోషం గా ఉందన్నారు. సునీల్ రాజ్ కుమార్ విద్యార్థులకు సర్టిఫికెట్లు అందజేశారు. తల్లిదండ్రులకు క్రీడా కార్యక్రమాలు నిర్వహించారు కార్యక్రమంలో పేరెంట్స్ కమిటీ చైర్మన్ ప్రకాష్,రవి జైన్, ఉపాధ్యాయులు తల్లిదండ్రులు విద్యార్థులు పాల్గొన్నారు.



# విద్యాభివృద్ధికి తోడ్పడండి ఎమ్మెల్యే వై బాలనాగిరెడ్డికు వినతి పత్రం అందజేసిన ఏఐఎస్ఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి టీ. థామస్

అక్షర విజేత మంత్రాలయం
అఖిల భారత విద్యార్థి సమైక్య ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో స్థానిక మంత్రాలయం జడ్పీ పాఠశాలకు తల్లిదండ్రుల సభకు హాజరైనటువంటి ఎమ్మెల్యే బాలనాగి రెడ్డి కి, ఏఐఎస్ఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి టీ థామస్ వినతిపత్రం ఇవ్వడం జరిగింది .ఆయన మాట్లాడుతూ జిల్లా పరిషత్ పాఠశాల యందు దాదాపు 1200 మంది విద్యార్థిని విద్యార్థులు విద్యను అభ్యసిస్తున్నారు అంతమంది విద్యని అభ్యసించడం వల్ల దాదాపు 700 మంది విద్యార్థినులకు ఇబ్బందులకు గురవుతున్నారు కావున విద్యార్థినిల కు హాస్టల్ సౌకర్యం మరియు, ప్రహరీ గోడ విద్యార్థినిలకు మాత్రమే బోధన సౌకర్యము ఏర్పాటు చేయాలని వారు విన్నవించడం జరిగింది ఎమ్మెల్యే సానుకూలంగా స్పందించి కలెక్టర్ దృష్టికి తీసుకెళ్తామని హామీ ఇవ్వడం జరిగింది ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ మండల కోశాధికారి వీరేష్ తదితరులు పాల్గొన్నారు..



# బడి పిల్లలు భవిష్యత్తు కూటమి ప్రభుత్వం తోనే సాధ్యం

**- దోడ్డి బెళగల్ గ్రామంలో ఘనంగా మెగా పి టి యం సమావేశం**

అక్షర విజేత మంత్రాలయం (కోసిగి)
కోసిగి మండలం దోడ్డి బెళగల్ గ్రామంలో ఘనంగా మెగా పి టి యం 3.0 కార్యక్రమం యం పి పి స్కూల్ ప్రధానోపాధ్యాయులు అలీఖాన్,హై స్కూల్ ప్రధానోపాధ్యాయులు వెంకటేశ్వర్ రెడ్డి అధ్వర్యంలో పాఠశాల పిల్లలు తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, గ్రామ ప్రజాప్రతినిధులు సమావేశం జరిగింది ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు సల్మాన్ రాజు,మాల రామయ్య, సిద్దప్ప గౌడ్, రాజశేఖర్ రెడ్డి,ఉసేని ముఖ్య అతిథిగా హాజరై బడి పిల్లలు భవిష్యత్తు కూటమి ప్రభుత్వం తోనే సాధ్యం అని వారు అన్నారు.అనంతరం పి టి యం సమావేశం గురించి వివరించారు అనంతరం పాఠశాల విద్యార్థులు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి అనంతరం బహుమతులు అందజేశారు ఈ కార్యక్రమంలో హై స్కూల్ చైర్మన్ తిక్కప్ప,యం పి పి స్కూల్ చైర్మన్ వీరనాగన్న,గ్రామ నాయకులు తలారి ఉసేని,తలారి బసవ,సీతారాముడు,పేతురు,విజేత యూత్ అధ్యక్షులు నాగరాజు , హైస్కూల్ ఉపాధ్యాయులు భగవాన్, పాండురంగ, పవన్,విజయ్ శేఖర్,రఫున్,అమీర్ బాషా, రమాదేవి,లక్ష్మిదేవి,సునిత,యం పి పి స్కూల్ ఉపాధ్యాయులు మనోహార్,ధనజనైయులు, సుహాసిని,నీలవతి,తనుజా, సుకన్య,ఈరమ్మ తదితరులు పాల్గొన్నారు

# పాఠశాలల అభివృద్ధి ప్రభుత్వం చొరవ తీసుకోవాలి

**-తమ వంతు సహకారం ఎల్లప్పుడూ ఉంటుంది**

**-రూ 1.20 లక్షల ఎంపీపీ నిధులతో ఏర్పాటు చేసిన బోరును ప్రారంభించిన ఎమ్మెల్యే వై. బాలనాగిరెడ్డి**

అక్షర విజేత మంత్రాలయం
రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు పాఠశాల ల అభివృద్ధి కి చొరవ తీసుకొవాలని మంత్రాలయం ఎమ్మెల్యే వై. బాలనాగిరెడ్డి మీడియా ద్వారా కోరారు. శుక్రవారం మంత్రాలయం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో నిర్వహించిన తల్లి తండ్రులు, ఉపాధ్యాయుల ఆత్మీయ సమ్మేళన కార్యక్రమానికి స్పెషల్ కలెక్టర్ అనురాధ తో పాటు హాజరయ్యారు. ముందుగా విద్యార్థుల గౌరవ వందనం తో స్వాగతం పలకగా అనంతరం పక్కనే ఏర్పాటు చేసిన స్టాల్ లను పరిశీలించి, విద్యార్థులను అభినందించారు. శ్రీ రాఘవేంద్ర స్వామి చిత్రపటం కు పూలమాలలు వేసి నమస్కారించారు. వేదిక పై ఎమ్మెల్యే వై. బాలనాగిరెడ్డి కి మండల విద్యాధికారి మోహినుద్దీన్, ఇన్ చార్జ్ ప్రధానోపాధ్యాయులు వీరోభా శాలువ కప్పి, పూలమాలలు వేసి సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల అధ్వానంగా ఉండేదని శ్రీ మఠం పీఠాధిపతి శ్రీ సుభుధేంద్ర తీర్థ స్వామి వారి ఆశీస్సులతో స్థలం కేటాయించడంతో ఇక్కడ అప్పటి ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి చేపట్టిన నాడు-నేడు పథకం కింద నూతన పాఠశాల భవనం నిర్మాణం చేపట్టడం జరిగింది. అంతే కాకుండా తాగునీటి సమస్య ఉందని పలువురు విద్యార్థులు మా దృష్టికి తీసుకుని రావడంతో రూ 1. 20 లక్షల వ్యయంతో ఎంపీపీ వై. గిరీజమ్మ నిధులతో నూతనంగా ఏర్పాటు చేసిన బోరును ప్రారంభించడం జరిగిందన్నారు. భవిష్యత్తులో ఎప్పుడైన రాజకీయాలకు అతీతంగా తమ వంతు కృషి సహాకారంతో పాటు అభివృద్ధి కి ముందుంటామని వివరించారు. అదే విధంగా ఇదే పాఠశాల లో 10వ తరగతి చదువుతున్న విద్యార్థినిలు రాధమ్మ సెపాక్ తక్రా రాజస్థాన్ , అఖిల గట్కా (కర్ర యుద్ధం) పంజాబ్ లో జరిగే జాతీయ స్థాయి క్రీడా పోటీలకు ఎంపిక కావడం ఎంతో అభినందనీయమని విద్యార్థినిలకు శాలువ కప్పి సన్మానించారు. ఈ కార్యక్రమంలో సీఐ రామంజులు, వైస్సార్సీపీ మండల అధ్యక్షులు జి. భీమారెడ్డి, మండల ఇన్ చార్జ్ సి. వి. విశ్వనాథ్ రెడ్డి, సర్పంచ్ తెల్లబండ్ల భీమయ్య, వైస్ ఎంపీపీ పులికుక్క రాఘవేంద్ర, ఉప సర్పంచ్ హొటల్ పరమేష్ స్వామి, ఎంపిటిసి సభ్యులు వెంకటేష్ శెట్టి, ముఖ్య నాయకులు, కార్యకర్తలు, పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు

# బస్కి ఆశ్రమ పాఠశాలలో ఘనంగా మెగా పేరెంట్స్ టీచర్స్ డే వేడుకలు.





అక్షర విజేత అరకు లోయ
: రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న మెగా పేరెంట్స్ టీచర్స్ ఆత్మీయ సమావేశ వేడుకలు ( పేరెంట్స్ టీచర్స్ డే) కార్యక్రమాన్ని పలు ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలల్లో శుక్రవారం ఘనంగా నిర్వహించారు.అరకులోయ మండలంలోని గిరిజన సంక్షేమ బాలుర ఆశ్రమ పాఠశాల బస్కిలో పేరెంట్స్ టీచర్స్ ఆత్మీయ సమావేశ వేడుకలు పాఠశాల ప్రధానోపాధ్యాయుడు శెట్టి నారాయణరావు ఆధ్వర్యంలో కన్నుల పండుగగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా బస్కి సర్పంచ్ పాడి రమేష్ హాజరై పాఠశాల విద్యార్థుల తల్లిదండ్రులతో ముచ్చటిస్తూ కార్యక్రమం ముఖ్య ఉద్దేశ్యాన్ని ప్రసంగంలో తెలియజేశారు. ప్రధానోపాధ్యాయుడు నారాయణరావు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థుల కోసం వారి అభ్యున్నతి కోసం కృషి చేస్తుందన్నారు.వివిధ అంశాలతో ప్రతిభ చూపించిన విద్యార్థులను ఆయన ప్రశంసించారు. విద్యార్థులు క్రమశిక్షణతో మెలగాలని ఆయన కోరారు.ఈ కార్యక్రమంలో విద్యార్థుల తల్లిదండ్రులు,పాఠశాల సిబ్బంది, పాఠశాల చైర్మన్, విద్యార్థులు,స్థానికులు పాల్గొన్నారు.

## ట్రైబల్ హెల్ఫర్ స్కూల్లో ఘనంగా మెగా పేరెంట్స్ డే





అక్షర విజేత అరకులోయ

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రతిష్టాత్మక మెగా పేరెంట్స్ మీటింగ్ లో భాగంగా, శుక్రవారం అరకు వేలీలో రవలగూడ ట్రైబల్ వెల్ఫేర్ స్కూల్ లో ముఖ్య అతిథిగా పాడేరు ఐటిడిఎ పిఓ తిరుమణి శ్ పూజ, ఐఏఎస్, మెగా పేరెంట్స్ మీటింగ్ యొక్క ప్రాముఖ్యతను, పిల్లల భవిష్యత్తు, మరియు తల్లి, తండ్రులుకు, సమాజంలో, టీచర్ కు ఎంత ప్రాధాన్యత ఉందో, ఉదాహరణ లో ద్రోణాచార్యుడు,భీసుముడ, శ్రీ కృష్ణుడు, వంటి వారిని తీసుకుని పిల్లల్నీ, పేరెంట్స్, ఉద్దేశిస్తూ, మంచి ప్రేరణాత్మకమైన సందేశాన్ని ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో, సీఐ హిమగిరి, తాసిల్దార్ కే. కుమారస్వామి ఎ డబ్ల్యు, . వెంకటరమణ, ఏమోఓ భారతీరత్నం , పాఠశాల విద్యా కమిటీ చైర్మన్, పాపారావు ,పాఠశాల , టి నాగేశ్వరరావు , పాఠశాల పూర్వ విద్యార్థులైన మహిళా డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ పట్టాసి చలపతి రావు, ఎస్స్ జిల్లా అధ్యక్షుడు చట్టు మోహన్, అడ్వకేట్ మస్య బుజ్జి బాబు,, మహిళా డిగ్రీ కళాశాల బోటనీ లెక్చరర్ డా. .మురళి, మరియు విద్యార్థి తల్లి తండ్రులు, విద్యార్థులు సిబ్బంది పాల్గోవడం జరిగింది.

# విద్యలో వెలుగు ౨ మాన్య శ్రీ ముఖ్యమంత్రి మరియు విద్యాశాఖ మంత్రి నారాలోకేష్ నాయకత్వంలో మరింత బలం.

### -కోసిగి గర్ల్స్ హైస్కూల్ మెగా పేరెంట్స్ మీటింగ్ ఇంచార్జ్.ఎన్. రాఘువేందర్ రెడ్డి

అక్షర విజేత మంత్రాలయం

కూటమి ప్రభుత్వం అత్యంత ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన మెగా పేరెంట్స్ సమావేశానికి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు భాగంగా కోసిగి గర్ల్స్ హైస్కూల్‌లో జరిగిన ఈ కార్యక్రమానికి మంత్రాలయం టీడీపీ ఇంచార్జ్ ఎన్. రాఘువేంద్ర రెడ్డి హాజరయ్యారు.మెగా పి టి ఎం అనేది కేవలం తల్లిదండ్రుల సమావేశం కాదు%ౕ% ఇది ఆంధ్రప్రదేశ్ విద్యా విప్లవానికి శంఖారావం. సమాజం, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు

మన కూటమి ప్రభుత్వం విద్యను ఖర్చు కాదు%ౕ% పెట్టుబడి అని చూస్తుంది. పిల్లల భవిష్యత్తు కోసం ప్రపంచ స్థాయి మార్పులను తెచ్చేందుకు కట్టుబడి ఉంది.గత ప్రభుత్వం నిర్లక్ష్యం వల్ల బలహీనమైన విద్యావ్యవస్థను మళ్లీ బలపరిచేందుకు భారీ సంస్కరణలు చేపట్టాం. ప్రతి పాఠశాల, ప్రతి విద్యార్థి వరకు నూతన మార్పులు తీసుకెళ్తాం.మెగా పి టీ ఎం 1.0 %ы% 2.0 చరిత్ర సృష్టించాయి%ౕ% ఇప్పుడు మెగా 3.0 ద్వారా రాష్ట్రాన్ని ప్రపంచానికి ఆదర్శంగా నిలబెట్టే దిశగా ముందుకు వెళ్తున్నాం.తల్లిదండ్రుల భాగస్వామ్యం లేకుండా విద్య పూర్తి కాదు. పాఠశాల%–%ఇంటి మధ్య గ్యాప్ తగ్గితే పిల్లల భవిష్యత్తు మరింత బలపడుతుంది. అందుకే ఈ కార్యక్రమాలు అత్యంత ముఖ్యమైనవి.అలాగే 2026 జనవరి లో మళ్ళీ మెగా డి ఎస్ సి వదులుతాం మీలాంటి విద్యార్థులను ఉపాధ్యయులుగా చేస్తాం. ఇంచార్జ్ సందర్శనతో కార్యక్రమానికి ప్రత్యేకమైన విలువ పెరిగింది.ఈ కార్యక్రమానికి విద్యార్థినుల తల్లిదండ్రులు, మండల నాయకులు ముత్తురెడ్డి, మండల అధ్యక్షులు పల్లెపాడు రామిరెడ్డి మార్కెట్



యార్డ్ చైర్మన్ నర్సిరెడ్డి మాజీ జడ్పిటిసిలు తోవి రామకృష్ణ, జక్కినిగేని వెంకటేశు, సొసైటీ చైర్మన్ నాడినేని అయ్యన్న,వక్రని వెంకటేష్, అరివిలి వీరేష్, సాతునూరు కోసిగయ్య, హెుళగుందా కోసిగయ్య, పోతుల వీరారెడ్డి, ఉప్పలపాటి అర్జున్,సొట్టయ్య, నర్సయ్య,యువత భారీ సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# గణపవరం పీహెచ్సీ సిబ్బందిపై సస్పెన్షన్ వేటు

### ఇద్దరు డాక్టర్లతో పాటు పదిమంది సిబ్బందిపై చర్యలు



గణపవరం అక్షర విజేత

నాదెండ్ల విధుల్లో నిర్లక్ష్యంగా వ్యవహరించినగణపవరం పీహెచ్సీకి సుబంధించి ఇద్దరు వైద్యాధికారులు, 10 మంది సిబ్బందిపై సస్పెన్షన్ వేటు పడింది. ఈ మేరకు జిల్లా వైద్య ఆరోగ్య శాఖ కార్యాలయం నుంచి ఉత్తర్వులు వెలువడ్డాయి. వివరాలిలా ఉన్నాయి.. మండలంలోని ఘనపవరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని బుధవారం రాష్ట్ర వైద్య ఆరోగ్య కుటుంబ సంక్షేమ కమిషనర్ వీర పాడియన్ బుధవారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. ఆయన తనిఖీకి వచ్చిన సమయంలో ఆరోగ్య కేంద్రానికి తాళాలు వేసి డాక్టర్లతో పాటు సిబ్బంది కూడా వెళ్ళిపోయారు. విధి నిర్వహణలో ఉన్న ఇరువురు రువురు డాక్టర్లు ఒక డాక్టర్ సాయంత్రం నాలుగు గంటలకే విధి నిర్వహణ ముగించుకొని వెళ్ళిపోతాడు, రెండవ డాక్టర్ సిబ్బందికి డ్యూటీ చార్ట్ చేసి వెళ్ళవలసి ఉండగా డాక్టర్ నిర్లక్ష్యంగా డ్యూటీ చార్ట్ వేయకుండా నిర్లక్ష్యంగా వ్యవహరించి వెళ్లిపోవడంతో సిబ్బంది కూడా ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి తాళాలు వేసి వెళ్లిపోయారు. అదే సమయంలో తనిఖీకి వచ్చినా కమిషనర్ కి తాళాలు వేసినట్లు గమనించి ఆగ్రహం వ్యక్తం చేసి ఫోటోలు వీడియోలు తీసుకొని వెళ్ళిపోయి. నివేదికను రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖకు అందజేశారు. విధి నిర్వహణలో నిర్లక్ష్యంగా వ్యవహరించిన ఇరువురు డాక్టర్లు ప్ర సాద్ నాయక్, కవిత అనసూయతో పాటు పదిమంది సిబ్బందిపై వైద్య ఆరోగ్యశాఖ సస్పెన్షన్ వేటు వేసినట్లు పల్నాడు జిల్లా వైద్యాధికారి రవి తెలిపారు. వీరి స్థానంలో వివిధ ప్రాంతాల నుంచి డాక్టర్లను సిబ్బందిని డిప్టేషన్ పై నియమించినట్లు వారందరూ విధులకు హాజరైనట్లు రవి తెలిపారు.

# పెద్దనాపల్లి జిల్లా పరిషత్ పాఠశాలలో మెగాపేరెంట్స్ మీట్ 3.0 కి హాజరైన ఎమ్మెల్యే

ప్రత్తిపాడు ప్రతినిధి, అక్షర విజేత : మండలంలోని పెద్దనాపల్లి గ్రామంలో జిల్లా పరిషత్ పాఠశాలలో నిర్వహించిన మెగా పేరెంట్స్ మీట్ 3.0 కార్యక్రమానికి స్థానిక ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ,జనసేన నాయకులు మేడిశెట్టి బాబి,మండల పరిషత్ అధ్యక్షులు గొల్లపల్లి బుజ్జి,నియోజకవర్గ ప్రత్యేక అధికారి శ్రీనివాస్ పాల్గొన్నారు.పాఠశాల విద్యార్థులు ఎమ్మెల్యే సత్యప్రభను స్కౌట్, మార్చ్ తో ఘన స్వాగతం పలికారు.పాఠశాల విద్యార్థులు తల్లిదండ్రులతో ఏర్పాటు చేసిన మెగా పేరెంట్స్ మీట్ లోఎమ్మెల్యే సత్యప్రభ స్థానిక నాయకులతోకలిసి పాల్గొన్నారు. ముందుగా పాఠశాల విద్యార్థులు మా తెలుగు తల్లికి మల్లెపూదండ పాటతోకార్యక్రమం ప్రారంభిచారు.విద్యార్థినులు పలు సాంస్కృతిక కార్యక్రమాలు, ప్రస్తుత సమాజంలో ఎదురయ్యే పలు విషయాలు పట్ల అవగాహన ప్రదర్శన చేపట్టారు.గొల్లపల్లి బుజ్జి పాఠశాల విద్యార్థులకు సమకూర్చిన క్రీడా దుస్తులను ఎమ్మెల్యే సత్యప్రభ విద్యార్థులకు అందజేశారు.ఐ సి డి ఎస్ సి డి పి ఓ పద్మావతి ఆధ్వర్యంలో చేపట్టిన చైల్డ్ మ్యారేజ్ పై అవగాహన కల్పిస్తూ ప్రమాణము చేపట్టారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే సత్యప్రభ మాట్లాడుతూ



కూటమి ప్రభుత్వంలో ప్రభుత్వ పాఠశాలలు ప్రైవేటు పాఠశాలలకు దీటుగా పనిచేస్తున్నాయని కొనియాడారు. ప్రభుత పాఠశాలలో చదువుకొనే విద్యార్థులకు ప్రభుత్వం అన్ని సౌకర్యాలు కల్పిస్తోందని అన్నారు.విద్యార్థులు తమ చదువుపై శ్రద్ధ వహిస్తూఉన్నత శిఖరాలకు ఎదగాలని ఆకాంక్షించారు.ఈ సందర్భంగా డొక్కా సీతమ్మ మధ్యాహ్నం భోజన పథకం లో పాఠశాల



విద్యార్థులతో కలిసి ఎమ్మెల్యే సత్యప్రభ,కూటమి శ్రేణులు సహపంక్తి భోజనం చేశారు. కార్యక్రమంలో ఎంపీడీవో రవికుమార్ వర్మ, తాసిల్దార్ కుసరాజు,డిప్యూటీ ఎంపీడీవో రామరాజు వర్మ,సిడిపిఓ పద్మావతి,సర్పంచ్ బుద్ధ సూర్యప్రకాశరావు ఎంపీటీసీ బుద్ధ సత్యవతి ఈశ్వరరావు,సొసైటీ అధ్యక్షులు సూతి భూరయ్య, పెంటకోట మోహన్,కొప్పుల బాబ్జి, శెట్టి చిన్న,సంకర సత్యనారాయణ, పలువురు కూటమ పార్టీ శ్రేణులు విద్యార్థిని విద్యార్థులు,తల్లిదండ్రులు హాజరయ్యారు.

# రైతులకు పూర్తిగా సహకరించాలి

### సొసైటీ ప్రమాణ స్వీకారంలో ఎమ్మెల్యే బొలిశెట్టి

తాడేపల్లిగూడెం (అక్షర విజేత) పశ్చిమగోదావరి జిల్లా బ్యూరో :రాష్ట్రానికి అన్నం పెట్టే రైతన్నలకు సహాయ సహకార ఆనందించేందుకే సొసైటీలని అలాంటి సహకార సంఘాలకు చైర్మన్ వ్యవహరించేవారు తమ సొసైటీ పరిధిలోని రైతులకు పూర్తి సహాయ సహకారాలు అందించాలన్నారు. వ్యవసాయానికి కావలసిన అవసరాలు తీర్చే ఒక కర్మాగారంలా సొసైటీలు మారాలనిన్నారు. పెంటపాడు మండలం దర్శిపర్రు సొసైటీ త్రి సభ్య కమిటీ ప్రమాణస్వీకార కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ముందుగా త్రిసభ్య కమిటీ చైర్మన్ గా పాలూరి భూపాల్, సభ్యులుగా పాలూరి సత్యనారాయణ, పాలూరి వెంకట్రావు తో ప్రమాణం చేయించారు. ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్ మాట్లాడుతూ రైతుకు ఏదైనా సమస్య వచ్చిందంటే అది తన సమస్యగా భావిస్తానని అన్నారు. భూములు ఆన్లైన్ చూపించడం లేదని దర్శిపర్రు రైతులు తనకు చెప్పిన వెంటనే రాష్ట్ర కమిషనర్ వరకు ఈ సమస్య తీసుకెళ్లానన్నారు. సమస్య పరిష్కరించడానికి కృషి చేసిన సర్వే బృందానికి, కలెక్టర్ కు, వీఆర్వో , తాసిల్దార్ అందరికీ ఆయన ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. సంక్రాంతి నాటికి తాడేపల్లిగూడెంలో రోడ్ల నిర్మాణానికి నిధులు తీసుకొచ్చామని సంక్రాంతి పండుగకు రోడ్లన్నీ సిద్ధమవుతాయన్నారు. గత ప్రభుత్వం రాష్ట్రాన్ని దోచుకెళ్ళి డబ్బు లేని పరిస్థితుల్లో మనల్ని నెట్టిందని కానీ ఆ సమస్యను అధిగమించి అభివృద్ధి చేసే దిశగా కూటమి ప్రభుత్వం పని చేస్తోందన్నారు. కార్యక్రమంలో బిజెపి నియోజకవర్గ కన్వీనర్



ఈతకోట తాతాజీ, జనసేన మండల అధ్యక్షుడు పుల్ల బాబి, తెలుగుదేశం పార్టీ నాయకులు కిలపర్తి వెంకటరావు, కోడే కాళీ, కోలా మార్కండేయులు, వాడపల్లి సుబ్బరాజు, సర్పంచ్ కోలా శేషు వేణి, ఘంటసాల వెంకటలక్ష్మి,, నారా శేషు, పాలూరి వెంకటేశ్వరరావు ముత్యాల ఆంజనేయులు, సర్పంచ్ కూటమి నాయకులు పాల్గొన్నారు.

# మహిళల ఆరోగ్యమే కుటుంబానికి తరగని సంపద : ప్రత్తిపాటి







చిలకలూరిపేట అక్షర విజేత

– డ్వాక్రా, మెప్మా మహిళల ఆరోగ్య రక్షణకోసం మెప్మా ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న సఖి సురక్ష పథకాన్నిలాంఛనంగా ప్రారంభించిన మాజీమంత్రి ప్రత్తిపాటి.

పట్టణ పేదరిక నిర్మూలన సంస్థ (మెప్మా) ఆధ్వర్యంలో మహిళల ఆరోగ్య రక్షణలో భాగంగా వారికి ఉచిత వైద్యసేవలు, ఉచిత పరీక్షల్ని సఖి సురక్ష పథకం కింద అందిస్తున్నారని, కేంద్ర.రాష్ట్ర ప్రభుత్వాల ఆధ్వర్యంలోని ఉచిత వైద్య పథకాల్ని కూడా దీనికి అనుసంధానించారని శాసనసభ్యులు ప్రత్తిపాటి చెప్పారు. సమాజ ఆర్థిక ప్రగతిలో కీలకంగా వ్యవహరిస్తున్న డ్వాక్రా మహిళలు తమ ఆరోగ్యాన్ని పదిలంగా చూసుకోవాలని, వారికోసమే మెప్మా విభాగం ఉచిత వైద్య సేవలు..పరీక్షలు అందుబాటులోకి తీసుకొచ్చిందన్నారు.శుక్రవారం ఆయన స్థానిక మున్సిపల్ కౌన్సిల్ హాల్ నందు మెప్మా ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన సఖి సురక్ష వైద్యసేవా, పరీక్ష కేంద్రాన్ని లాంఛనంగా ప్రారంభించి మాట్లాడారు. డ్వాక్రా, మెప్మా విభాగాల్లోని 35 సంవత్సరాలు పైబడిన మహిళలకు సఖి సురక్ష పథకం కింద కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సంయక్తంగా అందిస్తున్న ఉచిత వైద్యసేవల్ని వారు సద్వినియోగం చేసుకోవాలని ప్రత్తిపాటి సూచించారు. రాష్ట్రవ్యాప్తంగా అన్ని మున్సిపాలిటీలో ఈ వైద్య సేవలు అందిస్తున్నారని, ఏపీలోని 3 లక్షల మంది డ్వాక్రా మహిళలు తమ ఆరోగ్యాన్ని జాగ్రత్తగా చూసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని ప్రత్తిపాటి తెలిపారు. మహిళల ఆరోగ్యమే ప్రతి కుటుంబానికి తరగని సంపదని. వారు ఉత్సాహంగా పనులు చక్కబెడితేనే ఇల్లైనా, సమాజమైనా, రాష్ట్రమైనా బాగుంటాయన్నారు. అన్నిరకాల దీర్ఘకాలిక, సాధారణ వ్యాధులు.. ఇతరత్రా అనారోగ్య సమస్యలతో బాధపడేవారు ఈ పథకం సేవలు వినియోగించు కోవాలన్నారు. త్వరలో రాష్ట్రప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రారంభించనున్న సంజీవని ఆరోగ్యయాప్ లో తాజాగా సేకరించిన మహిళల ఆరోగ్య సమాచారాన్ని పొందుపరచాలని ఈ సందర్భంగా ప్రత్తిపాటి సూచించారు. కార్యక్రమంలో టీడీపీ సమన్వయకర్త నెల్లూరి సదాశివరావు, మార్కెట్ యార్డ్ చైర్మన్ షేక్ టీడీపీ కరీముల్లా, మున్సిపల్ చైర్మన్ షేక్ రఫాని, పట్టణ అధ్యక్షులు పఠాన్ సమాధ్ ఖాన్, ప్రధాన కార్యదర్శి మద్దుమాల రవి, మున్సిపల్ కమిషనర్ పతి శ్రీహరి బాబు, మెప్మా పీడీ మురళి, మెప్మా సిఏయం అరిఫా సుల్తానా, మున్సిపల్ అధికారులు, కౌన్సిలర్లు, ఆర్పి లు తదితరులు పాల్గొన్నారు.

అక్షర విజేత



# సమస్యల పరిష్కారమే నా ఎజెండా

**- ప్రజాదర్బార్లో ఎమ్మెల్యే బొలిశెట్టి**

తాడేపల్లిగూడెం (అక్షర విజేత) పశ్చిమగోదావరి జిల్లా బ్యూరో:
తనను గుండెల్లో పెట్టుకుని గెలుపు కోసం కృషి చేసిన ప్రతి ఒక్కరికి తాను రుణపడి ఉంటానని ఆ రుణాన్ని ప్రజా సమస్యల పరిష్కారం ద్వారా కొంత వరకు తీర్చుకోగలనని తాడేపల్లిగూడెం ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్ పేర్కొన్నారు. పెంటపాడు మండలం దర్శిపరులో శుక్రవారం నిర్వహించిన ప్రజాదర్బార్ లో ఆయన ప్రజలతో మమేకమయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దర్శిపర్రులో ప్రతినెల రూ.35 లక్షల 3500 పింఛన్ల రూపంలో, తల్లికి వందనం ద్వారా తల్లులకు 81 లక్షల 12 వేల రూపాయలు ఇస్తున్నామన్నారు. అనారోగ్యంతో ఇబ్బంది పడుతున్న వారికి 2,54 వేల రూపాయల ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా సహాయం అందించామని గుర్తు చేశారు. దర్శిపరులో ఎన్నో సంవత్సరాలుగా సమస్యగా ఉన్న ఆన్లైన్ భూముల రికార్డు పరిష్కరించామని రైతులు వారి భూమి ఆన్లైన్లో లేదని సతమతమవుతుంటే కలెక్టర్ తో మాట్లాడి ఈ సమస్య పరిష్కరించామన్నారు. అదేవిధంగా ఈనామ్ భూముల సమస్య కూడా పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ప్రజలకు అత్యంత ఇబ్బంది కలిగించే రోడ్ల నిర్మాణం త్వరలోనే చేపడతామని జనవరి 1 నాటికి రోడ్డు నిర్మాణం పూర్తి చేయాలని అధికారులకు సూచించామన్నారు. అభివృద్ధి నిరంతరం జరగాలన్నదే నా తపన అని ప్రజల సొమ్ము ప్రజలకే అందించాలని సంకల్పంతో పనిచేస్తున్నామన్నారు. ఏ సమయంలో ఎవరికి ఏ అవసరం వచ్చినా తనకు ఫోన్ చేయవచ్చున్నారు. పుల్ల బాబి పాల్గొన్నారు.



# ముక్కుపచ్చలారని యువకుల దుర్మరణం అత్యంత బాధాకరం : ప్రత్తిపాటి

**-స్వామి మాలలో ఉన్నవారు రోడ్డు ప్రమాదంలో మరణించడం తీవ్ర విచారకరం**

**-రోడ్డు ప్రమాదంలో మరణించిన వారి మృతదేహాలు పరిశీలించిన ప్రత్తిపాటి**

**- ప్రమాద ఘటనపై సమగ్ర దర్యాప్తు జరిపాలని పోలీసుల్ని ఆదేశించిన మాజీమంత్రి**





చిలకలూరిపేట అక్షర విజేత
ఉన్నత విద్యనభ్యసిస్తున్న ముక్కుపచ్చలారని యువకులు రోడ్డు ప్రమాదంలో మృతి చెందడం అత్యంత బాధాకరమని, మాలధారులైన నలుగురు యువకులు మరణించడం తీవ్ర విచారకరమని మాజీమంత్రి, శాసనసభ్యులు ప్రత్తిపాటి చెప్పారు. గురువారం రాత్రి చిలకలూరిపేట బైపాస్ లో జరిగిన రోడ్డు ప్రమాదంలో దుర్మరణం పాలైన యువకుల మృతదేహాలను ప్రత్తిపాటి పరిశీలించారు. శవ పంచనామా నిమిత్తం స్థానిక ప్రభుత్వాసుపత్రికి తరలించిన మృతదేహాల్ని చూస్తుంటే ప్రమాద తీవ్రత తెలుస్తోందన్నారు. తీవ్రంగా గాయాలపాలైన ఇద్దరిలో ఒకరి పరిస్థితి విషమంగా ఉందని, మరొకరిని గుంటూరుకు తరలించామని వైద్యులు ప్రత్తిపాటికి తెలిపారు. రం ప్రమాదఘటనపై స్థానిక పోలీసుల్ని ఆరాతీసిన ఆయన.. దుర్ఘటనపై సమగ్ర దర్యాప్తు జరిపి, ప్రమాద కారణాలు తనకు తెలియచేయాలన్నారు.


# ఘనంగా దింతెనపాడు ఎంపీపీ స్కూల్‌లో మెగా పేటీఎం 3.0.

దింతెనపాడు అక్షర విజేత
ఎడ్లపాడు మండలంలోని దింతెనపాడు గ్రామంలోని స్థానిక ఎంపీపీ పాఠశాలలో ఈరోజు మెగా పేరెంట్%-%టీచర్ మీటింగ్ 3.0 ఘనంగా నిర్వహించారు.కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎంపీపీ స్కూల్ చైర్మన్ కొచ్చర్ల చందు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, పిల్లలకు చదువు మాత్రమే కాకుండా క్రమశిక్షణ కూడా గురువులే నేర్పిస్తారని పేర్కొన్నారు. తల్లిదండ్రులు వారానికో లేదా నెలకోసారి పాఠశాలను సందర్శించి, తమ పిల్లల చదువుల పురోగతి మరియు మార్కులను పరిశీలించాలని సూచించారు. పాటశాల హోలిస్టిక్ ప్రోగ్రెస్ కార్డులోని మార్కులను తల్లిదండ్రులు పరిశీలించి సంతకం చేయాలని కోరారు. అదే విధంగా ఆటపాటలపై కూడా పిల్లల భాగస్వామ్యం పెంచాలని ఆయన అన్నారు.కార్యక్రమం అనంతరం పాఠశాల యాజమాన్యం ఏర్పాటు చేసిన విందులో చైర్మన్‌తో పాటు తల్లిదండ్రులు పాల్గొన్నారు. మధ్యాహ్న భోజనంపై తల్లిదండ్రులు సంతృప్తి వ్యక్తం చేశారు.తదుపరి భాగంలో హెచ్‌ఎం జ్యోత్స్న, ఉపాధ్యాయుడు షేక్ బాజీవలి తల్లిదండ్రులతో సమావేశమై, విద్యార్థుల వ్యక్తిగత మార్కులు మరియు వారు ఎదుర్కొంటున్న సమస్యల గురించి చర్చించారు. తల్లిదండ్రుల వినతుల మేరకు ఉపాధ్యాయులు తగిన సూచనలు అందించారు.ఈ కార్యక్రమంలో హెచ్‌ఎం జ్యోత్స్న, ఉపాధ్యాయులు బాజీవలి, పంచాయతీ సెక్రటరీ నాగరాజా, మాజీ సర్పంచ్ చంద్రకళ రాజు, వైస్ సర్పంచ్ యెహోవాను, తల్లిదండ్రులు, గ్రామస్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.కార్యక్రమం ముగింపులో ఉపాధ్యాయులు మాట్లాడుతూ, తల్లిదండ్రుల సహకారంతో విద్యార్థుల చదువుతో పాటు ఆటపాటల్లోను 100 శాతం కృషి చేస్తామని, ప్రతి విద్యార్థి వ్యక్తిగత అభివృద్ధికి శ్రద్ధ చూపి ఉత్తమ ఫలితాలు సాధించేందుకు కృషి చేస్తామని తెలిపారు.



# విద్య తోనే ఉజ్వల భవిష్యత్తు ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్

తాడేపల్లిగూడెం (అక్షర విజేత) పశ్చిమగోదావరి జిల్లా బ్యూరో:
ఉన్నతమైన విద్యతోనే విద్యార్థులకు మంచి భవిష్యత్తు ఉంటుందని, జీవితంలో ఘనవిజయాలు సాధ్యమవుతాయని శాసనసభ్యులు, రాష్ట్ర ప్రభుత్వ విప్ బొలిశెట్టి శ్రీనివాస్ విద్యార్థులకు ఉద్బోధించారు. విద్యాశాఖ ఆధ్వర్యంలో తల్లిదండ్రులు ఉపాధ్యాయుల ఆత్మీయ సమావేశం స్థానిక జిల్లా పరిషత్ హై స్కూల్ ఉన్నత పాఠశాలలో శుక్రవారం నిర్వహించారు. సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ చక్కని విద్యాభ్యాసంతో విద్యార్థులు తమ భవిష్యత్తును నిర్మించు కోవాలని, ఉత్తమ పౌరులుగా దేశానికి దేశ నిర్మాణానికి తోడ్పడాలని అన్నారు. ఉపాధ్యాయులు ప్రతి విద్యార్థి మీద ప్రత్యేక దృష్టి వహించి వారిని ఉన్నత విద్యావంతులుగా తీర్చేదిద్దాలని కోరారు.తమ పిల్లల విద్యాభ్యాసం ఎలా ఉందనే విషయంలో తల్లిదండ్రులు నిరంతరం అప్రమత్తంగా ఉండి వారికి దిశా నిర్దేశం చేయాలని అన్నారు. కూటమి ప్రభుత్వం విద్యార్థుల కు అవసరమైన అన్ని సౌకర్యాలు కల్పించడానికి సిద్ధంగా ఉందన్నారు. తాడేపల్లిగూడెం నియోజకవర్గంలో విద్యార్థులు తమకు ఏ సమస్య వచ్చినా ఎలాంటి ముందస్తు అనుమతులు అవసరం లేకుండా నేరుగా తనను కలిసి సమస్యలు పరిష్కరించుకోవచ్చున్నారు.



# నేడు పట్టణంలో ప్రతిష్టాత్మకంగా జరగనున్న మెగా పీటీఎం కార్యక్రమ ఏర్పాట్లను పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేసిన మాజీమంత్రివర్యులు ప్రత్తిపాటి పుల్లారావు గారు.







చిలకలూరిపేట అక్షర విజేత
ఉప ముఖ్యమంత్రివర్యులు శ్రీ పవన్ కళ్యాణ్ రాకసమయంలో ఏ విధమైన ఆటంకాలు లేకుండా.. ఎలాంటి ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా.. నేరుగా ఆయన వాహనశ్రేణి పాఠశాలవద్దకు చేరుకునేలా చూడాల్సిన బాధ్యత పోలీస్ యంత్రాంగానిదే. పట్టణంలోని శారదా ఉన్నత పాఠశాలలో నేడు జరగనున్న మెగా పీటీఎం కార్యక్రమానికి రాష్ట్ర ఉపముఖ్యమంత్రి వర్యులు, జనసేన అధినేత పవన్ కల్యాణ్ హాజరుకానున్న సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో ఆయన రాక సమయంలో ఎలాంటి ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా ఏర్పాట్లు చేయాలని అధికారుల్ని ఆదేశించడం జరిగింది. శుక్రవారం ఉదయాన్ని నేనే స్వయంగా పవన్ కల్యాణ్ వచ్చే మార్గంలోని ట్రాఫిక్ ను పరిశీలించి, పోలీస్ సిబ్బందికి తగిన సూచనలు చేయడం జరిగింది. అదే విధంగా కార్యక్రమంలో ఎలాంటి లోటుపాట్లు లేకుండా అన్ని ఏర్పాట్లు పకడ్బందీగా, పక్కాగా జరిగాయో లేదోననే దానిపై శారదా హైస్కూల్ ప్రాంగణంలోని సభావేదికను పరిశీలించి, భద్రతా ఏర్పాట్లపై పోలీసు అధికారులతో మాట్లాడటం జరిగింది. కార్యక్రమానికి వేలాదిగా తరలివచ్చే విద్యార్థులు..వారి తల్లిదండ్రులు.. ఉపాధ్యాయులు... పూర్వ విద్యార్థులకు అసౌకర్యం లేకుండా చూడాలని, ఏర్పాట్లను మరోసారి పరిశీలించాలని మున్సిపల్, పోలీస్, ఇతర విభాగాల అధికారులు, సిబ్బందికి సూచించడం జరిగింది.

# చిలకలూరిపేటలో ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ పర్యటన

**-జనసందోహం, ఘనస్వాగతం -మండలనేని చరణ్ తేజ టీం ఆధ్వర్యం అత్యంత వైభవంగా ఫ్లెక్సీలు, భారీ కటౌట్, గజమాల, జనసేన జెండాలు**

చిలకలూరిపేట అక్షర విజేత
చిలకలూరిపేట పర్యటనకు రానుండటంతో, పట్టణం జనసేన కార్యకర్తలు, అభిమానుల సందడితో దద్దరిల్లిపోయింది. ఈ పర్యటన సందర్భంగా చిలకలూరిపేట పట్టణం అంతా జనసేన వర్ణం పులుముకుంది.
జనసేన శ్రేణుల భారీ ఏర్పాట్లు
జనసేన నాయకుడు మండలనేని చరణ్ తేజ టీం ఆధ్వర్యంలో ఈ ఏర్పాట్లు అత్యంత వైభవంగా జరిగాయి. కొత్త మార్కెట్ యాడ్ నుండి శారద హైస్కూల్ వరకు ప్రధాన మార్గంలో ఎక్కడ చూసినా భారీ కటౌట్లు, ఫ్లెక్సీలు, జనసేన జెండాలు, గజమాలలు దర్శనమిచ్చాయి. పట్టణమంతా జనసేన జెండాలతో, కార్యకర్తల కోలాహలంతో నిండిపోయింది. ఇది పవన్ కళ్యాణ్ పట్ల అభిమానుల్లో ఉన్న అపారమైన ప్రేమను, గౌరవాన్ని ప్రతిబింబిస్తోంది.
స్వాగతం కోసం ఎదురుచూపులు
ఉప ముఖ్యమంత్రి రాక కోసం కేవలం పట్టణంలోనే కాకుండా, చుట్టుపక్కల గ్రామాల నుండి కూడా జనసేన అభిమానులు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. ఎడ్లపాడు, తిమ్మాపురం, గణపవరం, నరసరావుపేట సెంటర్, విజయ బ్యాంక్ సెంటర్, అడ్డ రోడ్డు సెంటర్, విశ్వనాథ్ సెంటర్, కళామందిర్ సెంటర్ వంటి ముఖ్య కూడళ్లలో వందలాది మంది అభిమానులు గంటల తరబడి ఎదురుచూస్తున్నారు. వారు తమ అభిమాన నేతకు గజమాలలు సమర్పించి ఘనంగా స్వాగతం పలికేందుకు ఉత్సాహంగా ఉన్నారు.






# ఘనంగా కేజీబీవీలో మెగా పేరెంట్స్ మీట్ 3.0

అక్షర విజేత, గంపలగూడెం ప్రతినిధి
పెద్ద కోమిర గ్రామంలోని కస్తూరిభాగాంధీ కళాశాలలో మెగా పేరెంట్స్ మీట్ 3.0 కార్యక్రమాన్ని శుక్రవారం నాడు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎన్టీఆర్ జిల్లా జిసిటిఓ బాపట్ల. విశ్వ భారతి పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా విశ్వ భారతి మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా శుక్రవారం నాడు ప్రతి పాఠశాలలో విద్యార్థుల తల్లిదండ్రులతో నిర్వహించే ఈ కార్యక్రమం ఒక పండుగలా కొనసాగుతుందని, ఇది మంచి వాతావరణమని ఆమె తెలిపారు. స్థానిక మండల విద్యాశాఖ అధికారి పివిడిఎల్. నరసింహారావు, కళాశాల ప్రిన్సిపల్ ఎం. వెంకటలక్ష్మి ,ఉపాధ్యాయునిలు,విద్యార్థినులు,వారి తల్లిదండ్రులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# 51 వ ఫెయిత్ చర్చ్ రక్షణ మహోత్సవాలు

తాడేపల్లిగూడెం (అక్షర విజేత) పశ్చిమగోదావరి జిల్లా బ్యూరో :
తాడేపల్లిగూడెం కొండయ్య చెరువు వద్దగల ఫెయిత్ చర్చ్ 51 రక్షణ మహోత్సవాలు గ్రాండ్ క్రిస్మస్ వేడుకలు శుక్రవారం నుంచి ఆదివారం వరకునిర్వహిస్తున్నట్లు బిషప్ డాక్టర్ జీ జే జ్యోతి ఆనంద్ తెలిపారు. మూడు రోజుల రక్షణ మహోత్సవంలో శనివారం సువార్త తెలుపుటకు క్రైస్ట్ టెంపుల్ విజయవాడ డాక్టర్ పౌలు ఇమ్మానియేల్, ఏడవ తేదీ ఆదివారం వరల్డ్ ఇవాంజలిజమ్ ప్రపంచ ప్రవక్త ఎం. అనిల్ కుమార్ పాల్గొంటారని చెప్పారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా తాడేపల్లిగూడెం శాసనసభ్యులు ప్రభుత్వ విప్ బొలిశెట్టి శ్రీనివాస్, గోపాలపురం ఎమ్మెల్యే మద్దిపాటి వెంకటరాజు, గూడెం టిడిపి ఇన్చార్జ్ రాష్ట్ర భవన నిర్మాణ నిర్మాణ కార్మికుల చైర్మన్ వలవల బాబ్జి, పాలూరి వెంకటేశ్వరరావు, పేరిచర్ల మురళీకృష్ణంరాజు , ఎగ్గిన నాగబాబు , రాష్ట్ర బ్రాహ్మణ కార్పొరేషన్ డైరెక్టర్ సబ్నావీసు కృష్ణమోహన్ పాల్గొంటారన్నారు. పట్టణ పరిసర ప్రాంతాల క్రైస్తవులందరూ పాల్గొని దైవ సందేశాన్ని వినాలని ఆయన కోరారు.





# జీలుగుమిల్లి మండల కేంద్రంలో గల మొట్టమొదటి, ఎంపీపీ స్కూల్ నందు శుక్రవారం మెగా పేరెంట్స్ డే

ఏలూరు జిల్లా జీలుగుమిల్లి మెగా పేరెంట్స్ డే
కార్యక్రమానికి ఎంపీపీ కోర్స పోచమ్మ, స్కూల్ స్థలదాత చాట్రాతి భవాని శేఖర్, ముఖ్య అతిథులుగా హాజరయ్యారు, ఈ సందర్భంగా భవాని శేఖర్ మాట్లాడుతూ అన్ని దానాల కంటే విద్యాదానం చాలా గొప్పదని జీలుగుమిల్లిలో మొట్టమొదటి స్కూల్ అంటే సుమారు 80 సంవత్సరాల క్రితం మా నాన్నగారు చాట్రాతి శ్రీశైలం మల్లికార్జున రావు పాఠశాలకి ఒక ఎకరా 15 సెంట్లు భూమిని దానంగా ఇవ్వడం జరిగిందని గుర్తు చేశారు, స్కూల్ అభివృద్ధికి ఏ సహాయ సహకారాలు కావాలన్నా ముందుంటానని ఆయన తెలిపారు, ప్రైవేట్ పాఠశాలలకు దీటుగా గవర్నమెంట్ పాఠశాలలో క్రమశిక్షణగా విద్య బోధించాలని ఉపాధ్యాయులను ఆయన కోరారు, అలాగే విద్యార్థి తల్లిదండ్రులు కూడా క్రమశిక్షణగా తమ పిల్లల విషయంలో శ్రద్ధ తీసుకోవాలని తెలిపారు, ఈ కార్యక్రమంలో విద్యార్థుల తల్లిదండ్రులతో పాటు ఎస్ఎంసి చైర్మన్ కర్రీ బండి నాగ సరోజిని. ఉపాధ్యాయులు, జి వి ఎస్ ఎన్ శాస్త్రి, ఆర్. శ్రీ సాయి లక్ష్మి. సిహెచ్ మరియమ్మ, జి. అపురూప్. తదితరులు పాల్గొన్నారు..



# డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ కు ఘన స్వాగతం పలికిన మున్సిపల్ ఫ్లోర్ లీడర్ గంగా శ్రీనివాసరావు

చిలకలూరిపేట అక్షర విజేత
చిలకలూరిపేట పట్టణంలోని శ్రీ శారద జిల్లా పరిషత్ హైస్కల్ లో నేడు మెగా పేరెంట్స్ టీచర్స్ ఆత్మీయ సమావేశానికి ముఖ్య అతిథిగా పాల్గొనేందుకు డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ రోడ్డు మార్గంలో విచ్చేసిన క్రమంలో గణపవరం గ్రామం వద్ద డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ కు తెలుగుదేశం పార్టీ కి చెందిన మున్సిపల్ ఫ్లోర్ లీడర్ గంగా శ్రీనివాసరావు శాలవతో సత్కరించి ఘన స్వాగతం పలికారు



# ఘనంగా మెగా పేరెంట్స్-టీచర్స్ మీట్

అక్షర విజేత జీలుగుమిల్లి
లక్ష్మీపురం ఎంపీయుపీ స్కూల్‌లో శుక్రవారం మెగా పేరెంట్స్%-%టీచర్స్ మీట్ ఘనంగా నిర్వహించారు. విద్యార్థుల భవిష్యత్తు రూపుదిద్దడంలో తల్లిదండ్రులు%-%ఉపాధ్యాయుల సమన్వయం కీలకమని ప్రధానోపాధ్యాయులు మొడియం వెంకటేష్ ఈ సందర్భంగా పేర్కొన్నారు.ఉదయం తల్లిదండ్రుల కోసం కబడ్డీ, ముగ్గుల పోటీలు, సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేయగా వారు ఉత్సాహంగా పాల్గొన్నారు. అనంతరం జరిగిన ఆత్మీయ సమావేశానికి దర్భగూడెం సర్పంచ్ సున్నం ఉషారాణి అధ్యక్షత వహించారు.ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎంపీడీవో మాట్లాడుతూవిద్యార్థులు ఎంచుకున్న రంగంలో విజయం సాధించాలంటే కృషి, పట్టుదల అవసరమని చెప్పారు. ప్రభుత్వం అందిస్తున్న విద్యా వనరులను సద్వినియోగం చేసుకుని అన్ని సబ్జెక్టుల్లోనూ నైపుణ్యం పెంపొందించుకోవాలని సూచించారు.టిడిపి సీనియర్ నాయకులు అక్కిశెట్టి బలరాం మాట్లాడుతూవిద్యార్థుల శారీరక%-%మానసిక వికాసానికి తల్లిదండ్రుల ఆత్మీయ కలయిక ఎంతో దోహదపడుతుందని అన్నారు. తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల విద్యా ప్రణాళిక విద్యార్థుల భవిష్యత్తును నిర్దేశిస్తుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎస్ఎంసి చైర్మన్ ఎస్. భువనకుమారి, వైస్ చైర్మన్ కె. రామారావు, పి. వెంకటేశ్వరరావు, పి. కృష్ణ, ఎంపీటీసీ సున్నం సురేష్, డాక్టర్ బి. మణికంతేశ్వరరావు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, గ్రామపెద్దలు, విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

